సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మందుల సామేల్

రైతు సంక్షేమానికి పెద్ద పీట

- ఎమ్మెల్యే మందుల సామేల్

నూతనకల్, జూన్ 24 : రైతు సంక్షేమానికే రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. మండల కేంద్రంలో సోమవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రూ.2 లక్షల రుణమాఫీ ఏక కాలంలో జరుగుతుందన్నారు. హామీలన్నింటినీ అమలు చేస్తామన్నారు. నియోజకవర్గంలోని గ్రామీణ రోడ్ల నిర్మాణానికి ప్రాధాన్యమిస్తానని, అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకే కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు నాగం సుధాకర్‌రెడ్డి, ఎంపీపీ భూరెడ్డి కళావతిసంజీవరెడ్డి, జడ్పీటీసీ కందాల దామోదర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ నాగం జయసుధ, ఎంపీటీసీ పన్నాల రమా మల్లారెడ్డి, మాజీ సర్పంచ్ తీగల కరుణశ్రీగిరిధర్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాల ప్రహరీ వెంట ప్రమాదకరంగా విద్యుత్ తీగలు

ప్రహరీ వెంట విద్యుత్ తీగల కింద నిలిపిన సైకిళ్లు

ప్రమాదకరంగా విద్యుత్ తీగలు

కోదాడ రూరల్, జూన్ 24 : పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా గల జడ్పీహెచ్ఎస్ ప్రహరీకి ఆనుకొని ఉన్న దుకాణాలకు చెందిన విద్యుత్ వైర్లు కిందికి వేలాడుతున్నాయి. జడ్పీ హెచ్ఎస్ విద్యార్థులు తమ సైకిళ్లను ప్రహరీ పక్కనే ప్రమాదకరంగా వేలాడుతున్న వైర్ల కింద పార్కింగ్ చేస్తుంటారు. విద్యార్థులు చేయి లేపితే వైర్లు తగిలే విధంగా ఉన్నాయి. అసలే వర్షా కాలం.. వైర్లు తెగి సైకిళ్ల మీద పడితే ప్రమాదం జరుగవచ్చునని, అధికారులు చొరవ చూపి విద్యుత్ వైర్లను తొలగించాలని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కోరుతున్నారు.

పలు కుటుంబాలకు మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి పరామర్శ



లింగయ్య చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి

సూర్యాపేట రూరల్, జూన్ 24 : మండల పరిధిలోని సోలిపేట గ్రామంలో ఇటీవల ఆనారోగ్యంతో మృతి చెందిన ఈదుల లింగయ్య, ఈదుల యాదమ్మ కుటుంబ సభ్యులను సోమవారం మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుల చిత్రపటాలకు నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఆయన వెంట గుంటకండ్ల రామచంద్రారెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వంగాల శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, ఎంపీపీ నెమ్మాది భిక్షం, నాయకులు యాదగిరి, నర్సింహారావు తదితరులున్నారు.

నేరేడుచర్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా విజయలక్ష్మి

విజయలక్ష్మి

సురేశ్‌రెడ్డి

నేరేడుచర్ల, జూన్ 24 : పట్టణ వ్యవసాయ మార్కెట్ నూతన కమిటీని ఆ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎం. రఘునందన్ రావు సోమవారం సాయంత్రం ప్రకటించారు. మార్కెట్ కమిటీ చైర్మన్‌గా పాలకవీడు మండలంలోని గుండ్లపహాడ్ గ్రామానికి చెందిన బెల్లంకొండ విజయలక్ష్మి, వైస్ చైర్మన్‌గా నేరేడుచర్ల పట్టణానికి చెందిన తాళ్ల సురేశ్‌రెడ్డి, సభ్యులుగా కొడాలి పట్టయ్య, ఎల్లంచెర్వు బాల్ రెడ్డి, షేక్. బాలసైదా, నల్లమల్ల రాకేశ్, మచ్చ శ్రీను, అనిరెడ్డి మధుసుదన్‌రెడ్డి, అందె రామకృష్ణ, పడిగపాటి సైదిరెడ్డి, బాండావత్ శ్రీను, దండ సంజీవరెడ్డి, పోలిశెట్టి వినయ్‌కుమార్, గుమ్మడెల్లి సోమయ్యను నియమిస్తూ ఉత్తర్వులను జారీ చేశారు.

రేపటి నుంచి చెస్ పోటీలు

హుజూర్‌నగర్, జూన్ 24 : ఈనెల 26 నుంచి కోదాడలోని పబ్లిక్ ఆడిటోరియంలో మేకల అభినవ్ స్మారక బాల, బాలికల చదరంగ పోటీలు నిర్వహిస్తున్నట్లు సూర్యాపేట జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పెద్దిరెడ్డి గణేశ్, పారుపల్లి చంద్రశేఖర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. హుజూర్‌నగర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఆసక్తి గల క్రీడాకారులు చెస్‌బోర్డ్, కాయిన్స్‌తో వచ్చి తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. వివరాలకు 9912781347, 9502921201 నంబర్లకు సంప్రదించాలని కోరారు.

ఆలయ భూమి కౌలుకు వేలం

వేలంలో పాల్గొన్న రైతులు

కోదాడ రూరల్, జూన్ 24 : పట్టణ పరిధిలోని తమ్మర సీతారామచంద్ర స్వామి ఆలయానికి సంబంధించిన 15 ఎకరాల భూమిని కౌలు చేయడానికి సోమవారం దేవాలయ ఆవరణలో చైర్మన్, ఈఓ, గ్రామ పెద్దల సమక్షంలో వేలం నిర్వహించారు. ఈ భూమిని 6.48లక్షలకు ఐదుగురు రైతులు దక్కించుకున్నారని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో చైర్మన్ బత్తినేని వేణు, ఈఓ చలపతి, రమేశ్, కలగాల శ్రీధర్, బొల్లు ప్రసాద్, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, రైతులు పాల్గొన్నారు.

వైభవంగా నృసింహుడి కల్యాణం

మఠంపల్లి : నిత్యకల్యాణం జరిపిస్తున్న అర్చకులు

మఠంపల్లి, జూన్ 24 : మండల పరిధిలోని మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో సోమవారం నృసింహుడి నిత్యకల్యాణాన్ని అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. స్వామి వారికి పంచామృతాలతో అభిషేకం చేసి పట్టు వస్త్రాలతో అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమాల్లో ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరి మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, ఈఓ సిరికొండ నవీన్, అర్చకులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

గంగమ్మఆలయ వార్షికోత్సవం

నడిగూడెం, జూన్ 24 : మండల కేంద్రంలోని గంగమ్మ తల్లి ఆలయ 14వ వార్షికోత్సవాన్ని సోమవారం యాదవులు ఘనంగా నిర్వహించుకున్నారు. అమ్మవారికి బోనాలు సమర్పించి, మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు తీర్థ ప్రసాదాలు అందించారు.

శివాలయంలో ప్రత్యేక పూజలు

మేళ్లచెర్వు, జూన్ 24 : మండల కేంద్రంలోని స్వయంభు శంభులింగేశ్వర స్వామి ఆలయంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెల్లవారుజామునే స్వయంభువుడికి పంచామృత అభిషేకాలు, మహన్యాస పూర్వక రుద్రాభిషేకం, అమ్మవారికి కంకుమ పూజల అనంతరం ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు కొంకపాక శివవిష్ణువర్ధన్ శర్మ , ధనుంజయశర్మ స్వామివారిని పూలతో అలంకరించారు. దాతల ఆర్థిక సాయంతో భక్తులకు అన్నదానం చేశారు. ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

మేళ్లచెర్వు : ప్రత్యేకాలంకరణలో శంభు లింగేశ్వరస్వామి

ఒకేషనల్ కోర్సులకు కేరాఫ్ శ్రీ లక్ష్మీ వెంకటసాయి కళాశాల

- అడ్వాన్స్ సప్లిమెంటరీ ఫలితాల్లో కళాశాల విద్యార్థుల విజయ దుందుభి

విద్యార్థినిని అభినందిస్తున్న కళాశాల చైర్మన్ విజయలక్ష్మి

సూర్యాపేట, జూన్ 24 (నమస్తే తెలంగాణ) : సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ లక్ష్మీ వెంకటసాయి ఒకేషనల్ కళాశాల ఒకేషనల్ కోర్సుల్లో ఉత్తమ బోధన అందిస్తూ ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఒకేషనల్ కోర్సులకు కేరాఫ్ అడ్రస్‌గా నిలుస్తున్నది. సోమవారం విడుదలైన ఇంటర్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షా ఫలితాల్లో శ్రీ లక్ష్మీ వెంకటసాయి ఒకేషనల్ కళాశాల విద్యార్థులు ప్రతిభను చాటారు. ఎంపీహెచ్‌డబ్ల్యు(ఎఫ్)లో కె.వంశవర్ధిని 500ల మార్కులకు 494, ఫిజియోథెరపీలో వి.గణేశ్ 491, ఎంఎల్‌టీ ఫస్టియర్‌లో కారింగుల సౌజన్య 486, ఎల్ఎంఅండ్ డీటీ ఫస్టియర్‌లో డి.శ్రీలక్ష్మి భవాని, వి.శ్రీమణి శంకర్ 485, సీఎస్ ఫస్టియర్‌లో కె.భార్గవి 475, ఈటీ(ET) ఫస్టియర్‌లో కె.ప్రమోద్‌కుమార్ 467మార్కులు సాధించినట్లు కళాశాల చైర్మన్ విజయలక్ష్మి తెలిపారు. విద్యార్థులను కళాశాల చైర్మన్ విజయలక్ష్మితో పాటు కరస్పాండెంట్ కె.బాలాగౌడ్, ప్రిన్సిపల్ స్వాతి, అధ్యాపకులు సన్మానించారు.

సేంద్రియ ఉత్పత్తులకు మార్కెట్‌లో మంచి డిమాండ్

నడిగూడెం, జూన్ 24 : సేంద్రియ ఉత్పత్తులకు మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉందని అనంతగిరి మండలం చనుపల్లి గ్రామానికి చెందిన రైతు ఏలేటి వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని సిరిపురం రైతు వేదికలో సోమవారం నాబార్డు ఆర్థిక సహకారంతో పొదుపు సంఘాల మహిళలకు నిర్వహిస్తున్న సేంద్రియ వ్యవసాయంపై శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సేంద్రియ వ్యవసాయంతో అధిక లాభాలు సాధించవచ్చన్నారు. సేంద్రియ రైతు వెంకటేశ్వర్లు, శిక్షణ ఆర్డినేటర్ గోపి, పొదుపు సంఘాల మహిళలు పాల్గొన్నారు.

ఆయిల్‌పామ్‌తో అధిక లాభాలు

- ఉద్యానవన అధికారి స్రవంతి

తుంగతుర్తి, జూన్ 24 : ఆయిల్‌పామ్ సాగుతో రైతులకు ఎంతో మేలు చేకూరుతుందని ఉద్యానశాఖ అధికారి స్రవంతి అన్నారు. మండల పరిధిలో ఓ రైతు సాగుచేస్తున్న ఆయిల్‌పామ్ తోటను సోమవారం ఆమె సందర్శించి మాట్లాడారు. మార్కెట్‌లో డిమాండ్ ఉన్న తోటలను సాగు చేసి రైతులు ఆర్థికంగా వృద్ధి చెందాలన్నారు. ఆయిల్‌పామ్ తోట నాటిన నాలుగో సంవత్సరం నుంచే దిగుబడి ప్రారంభమవుతుందన్నారు. ఈ సాగు చేసే వారికి ప్రభుత్వం డ్రిప్, ఎరువులకు, అంతర పంటలకు సబ్సిడీ ఇస్తుందన్నారు. ఎస్సీ, ఎస్టీ రైతులకు 100శాతం, బీసీ చిన్న, సన్నకారు రైతులకు 90శాతం, ఇతర కేటగిరి రైతులకు 80శాతం సబ్సిడీ ఉందని పేర్కొన్నారు. ఎరువులు, అంతర పంటల యాజమాన్యానికి ఎకరానికి రూ.4200 చొప్పున మొదటి నాలుగేండ్లు ప్రోత్సాహకం ఇవ్వడం జరుగుతుందన్నారు.

ఆయిల్‌పామ్ పంటను పరిశీలిస్తున్న అధికారి స్రవంతి

ఆయిల్‌పామ్ తోట సాగు చేయాలనే ఆసక్తిగల రైతులు ఉద్యానశాఖకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పతంజలి ఫుడ్స్ లిమిటెడ్ ఆయిల్‌పామ్ కంపెనీ డీజీఎం యాదగిరి, జిల్లా మేనేజర్ హరీశ్, ఫీల్డ్ ఆఫీసర్ అశోక్, ఫీల్డ్ అసిస్టెంట్లు భద్రాచలం, రైతులు రామ్మూర్తి ఉన్నారు.

అభివృద్ధికి సహకరించిన వారందరికీ ధన్యవాదాలు

- ఎంపీపీ సుజాతా శ్రీనివాస్‌గౌడ్

సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ సుజాత

గరిడేపల్లి, జూన్ 24 : ఐదేండ్ల పాటు అభివృద్ధికి సహకరించిన వారందరికీ ఎంపీపీ పెండెం సుజాతాశ్రీనివాస్ గౌడ్ ధన్యవాదాలు తెలిపారు. ఈ నెల చివరితో ఎంపీటీసీల పదవీకాలం ముగుస్తున్నందున చివరిసారిగా స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. అధికారులంతా సమన్వయంతో పని చేస్తూ మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలన్నారు. అన్ని శాఖలకు సంబంధించిన నివేదికలను అధికారులు సభలో చదివి వినిపించారు. అనంతరం ఎంపీపీ, వైస్ ఎంపీపీ, ఎంపీటీసీలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గుత్తికొండ ప్రమీలావెంకటరమణారెడ్డి, తాసీల్దార్ బండ కవిత, ఇన్‌చార్జి ఎంపీడీఓ కె.వనజ, ఎంపీఓ మౌలాన, వివిధ శాఖల అధికారులు, పలు గ్రామాలకు సంబంధించిన ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రకటన

ఇందుమూలముగా నాక్షయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **ఖమ్మం బ్రాంచ్-1** వారు ఇచ్చిన బోగట్టా ప్రకారం యామన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్ట్రర్ తనఖా చేయించుకొని **ఆత్మకూరి ఉమారాణి**, W/o : **సీతారామారావు**, వయస్సు : 54 సం॥లు, **వృత్తి** : గృహిణి, **నివాసం** : ఇ.నెం. 2-62/1, బాణాపురం గ్రామం, ముదిగొండ మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు వార్లీలు, కైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 3రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్షయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి: నల్లగొండ జిల్లా రిజిస్ట్రారు వారి అజ్మాయిషీకి లోబడి కోదాడ సబ్ రిజిస్ట్రారు వారి కార్యాలయాధికార పరిధిలో యున్న సూర్యాపేట జిల్లా, మునగాల మండలం, వెంకట్రాంపురం గ్రామ పంచాయితీ, సయ్యద్ ముజావర్ పేట రెవిన్యూ లిమిట్స్‌లోని సర్వే నెం. 107/2/1, 107/2/2, 107/3/1, 107/3/2, 107/3/B, 106/3/B, 106/4/A, 106/4/B, 106/4/C/1, 106/4/C/2, 106/4/D, 107/1/A/2, 107/1/A/1 మిం.లె. C.NO. 5022/2018/H, Reference No. 35/2018/DTCPO / SRPT, DT: 15-12-2018 of DTCPO, Suryapet District, T.LP. No. 11/2019/H ద్వారా DTCP వారి లే-అవుట్ అనుమతులు కలిగియున్న ప్లాట్ నెం. 126 దాఖలా భాగీ స్థలం విక్రయ విస్తీర్ణం చ॥గ॥ 335లకు సరియైన చ॥మీ॥ 280.06లకు, డాక్యుమెంట్ నెం. **1469/2021**, గల ఆస్తికి హద్దులు : **ఉత్తరం** : ప్లాటు నెం. 125స్థలం, 61.8 చ॥అ॥, **దక్షిణం** : 33 అడుగుల వెడల్పు గల గ్రామ పంచాయితీ రోడ్డు, 59.0 చ॥అ॥, **తూర్పు** : ప్లాట్ నెం. 120, 121 స్థలం, 50.0చ॥అ॥, **పడమర** : 60 అడుగుల వెడల్పు గల నర్సింహులగూడెం రోడ్డు, 50.0 చ॥అ॥

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

రైతుల సమస్యలను పరిష్కరించాలని వినతి

గరిడేపల్లి, జూన్ 24 : ప్రభుత్వం వెంటనే రైతుల సమస్యలను పరిష్కరించాలని సీపీఐ మండల కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు అన్నారు. భూ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం స్థానిక తాసీల్దార్ కార్యాలయంలో సీపీఐ మండల శాఖ ఆధ్వర్యంలో వినతి పత్రం అందించారు. ధరణిలో భూముల వివరాలు నమోదు చేసేటప్పుడు అధికారులు, కంప్యూటర్ ఆపరేటర్లు చేసిన తప్పుల వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారని వాటిని పరిష్కరించాలన్నారు. వినతి పత్రం అందించిన వారిలో అంజిరెడ్డి, అప్పయ్య, నాగయ్య, వెంకన్న, అర్జునరావు తదితరులున్నారు.

మాట్లాడుతున్న సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు

కలెక్టరేట్ ఎదుట ధర్నాను విజయవంతం చేయాలి : సీఐటీయూ

బొడ్రాయిబజార్/మోతె/ ఆత్మకూర్.ఎస్, జూన్ 24 : గ్రామ పంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాల కోసం ఈ నెల 26న సూర్యాపేట జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిర్వహించే ధర్నాను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. ఆ సంఘం జిల్లా కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎం.రాంబాబు, చెరుకు యాకలక్ష్మి, సోమన్న, శ్రీనివాస్, ప్రకాశ్, ఎం.ముత్యాలు, రన్‌మియా, వరలక్ష్మి, వజ్జె సైదులు, బి.రామ్మూర్తి, స్వరాజ్యం ఉన్నారు.

కలెక్టరేట్ ఎదుట ధర్నాను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు చిట్యాల రవీంద్ర కోరారు. ఆయన వెంట సంఘం మండలాధ్యక్షుడు బొమ్మగాని వెంకటేశ్వర్లు, కార్మికులు పాల్గొన్నారు.

ఆత్మకూర్.ఎస్ మండల పరిధిలోని పాత సూర్యాపేట గ్రామంలో సోమవారం ధర్నా కరపత్రాలను ఇప్పూ జిల్లా కమిటీ సభ్యుడు సామ నర్సిరెడ్డి ఆవిష్కరించారు. ఆయన వెంట బీఏసీ గ్రామ కార్యదర్శి తలకొప్పుల ఎల్లయ్య, కోశాధికారి మంగయ్య, సభ్యులు నెమ్మాది ఎల్లయ్య, ఇప్పు నాయకులు వెంకన్న, మల్లయ్య ఉన్నారు.

వృక్షశాస్త్ర అధ్యాపక పోస్టుకు దరఖాస్తులు

నాగారం, జూన్ 24 : మండల పరిధిలోని పసునూరు ఆదర్శ పాఠశాలలో ఇంటర్మీడియట్ వృక్షశాస్త్ర (బోటనీ) అధ్యాపకుల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ కుంట రమేశ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంఎస్సీ బీఈడీ అర్హత కలిగిన వారు జూన్ 25, 26, 27 తేదీల్లో సంబంధిత పత్రాల జీరాక్స్‌లు, ఆన్‌లైన్ పత్రాలను పాఠశాలలో అందజేయాలని కోరారు.

మాట్లాడుతున్న మల్లు నాగార్జున్‌రెడ్డి

రుణమాఫీ వెంటనే చేయాలి

- సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి

బొడ్రాయిబజార్, జూన్ 24 : కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల ముందు రైతుల రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చిందని ఆ హామీని వెంటనే నిలబెట్టుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి డిమాండ్ చేశారు. స్థానిక ఎంపీఎన్ భవన్‌లో సోమవారం ఏర్పాటు చేసిన సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సమావేశంలో ఆయన హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి ఆరు నెలలైనా వాటిని అమలు చేసిన పాపాన పోలేదన్నారు. రైతాంగానికి కావాల్సిన ఎరువులు, విత్తనాలు, పురుగు మందులను సబ్సిడీలో అందించాలన్నారు. సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు, మేదరమెట్ల వెంకటేశ్వర్‌రావు, మట్టిపల్లి సైదులు, కోట గోపి, చెరుకు ఏకలక్ష్మి ఉన్నారు.

వృద్ధులకు బియ్యం పంపిణీ

హుజూర్‌నగర్, జూన్ 24 : పట్టణంలోని నివసిస్తున్న ముగ్గురు నిరుపేద వృద్ధ మహిళలకు చోవాకోక్ సూయి వారి ప్రాణిక్ హీలింగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఒక్కొక్కరికి 25 కేజీల చొప్పున 75 కేజీల బియ్యాన్ని పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు రామకృష్ణ, రాజేశ్, అంజయ్య, వెంకటేశ్వర్లు, కనకారావు, ఓపెన్ ఐస్ సొసైటీ ప్రధాన కార్యదర్శి సులువ, శ్రీను పాల్గొన్నారు.

కార్మికులకు కనీస వేతనం ఇవ్వాలి : మాజీ ఎమ్మెల్యే జూలకంటి

మేళ్లచెర్వులో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి

చింతలపాలెం, జూన్ 24 : కార్మికులకు కనీస వేతనం ఇవ్వాలని సీఐటీయూ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జూలకంటి రంగారెడ్డి అన్నారు. మండల పరిధిలోని దొండపాడు గ్రామంలో గల జువారీ పరిశ్రమలో పని చేసే కాంట్రాక్టు కార్మికుల డిమాండ్లను ఉద్దేశించి, పరిశ్రమ మేనేజర్ పాటిల్‌కి సోమవారం ఆయన వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కార్మికులకు కనీస వేతనంగా రోజుకు రూ.వెయ్యి ఇవ్వాలని, బోనస్ 25శాతం ఇచ్చి కంపెనీ ఐడీ కార్డులు, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర రైతు సంఘం కమిటీ సభ్యులు పల్లా వెంకట్‌రెడ్డి, జిల్లా సిమెంట్ క్లస్టర్ పరిశ్రమ వర్కర్ల యూనియన్ కన్వీనర్ సైదులు, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీను, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు హుస్సేన్, రైతు సంఘ మండల నాయకులు సుందర మౌళేశ్వర రెడ్డి, సీఐటీయూ మండల కార్యదర్శి శౌరి, కార్యదర్శి నాగయ్య పాల్గొన్నారు

మేళ్లచెర్వు, జూన్ 24 : మండల పరిధిలోని రామాపురం రెయిన్ సిమెంట్స్ క్లస్టర్స్ యూనియన్ సమావేశంలో సీఐటీయూ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ పరిశ్రమ పీఎంకు వినతిపత్రం అందించారు. యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు ప్రకాశ్‌రావు, శ్రీను అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు పల్లె వెంకట్‌రెడ్డిచ వట్టెపు సైదులు, శీలం శ్రీను, హుస్సేన్, సుందర మౌళీశ్వర్‌రెడ్డి, గుండు సైదులు పాల్గొన్నారు.

తల్లికి తలకొరివి పెట్టిన కుమార్తె

తలకొరివి పెడుతున్న కుమార్తె

ఆత్మకూర్.ఎస్, జూన్ 24 : ఆత్మకూర్.ఎస్ మండల పరిధిలోని తుమ్మల పెన్‌పహాడ్ గ్రామానికి చెందిన పిడమర్తి నర్సమ్మ(75) ఆదివారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందింది. మృతురాలికి కుమారుడు లేకపోవడంతో కూతురు బూబమ్మ హిందూ సాంప్రదాయం ప్రకారం తల్లికి అంత్యక్రియలు నిర్వహించి తల కొరివి పెట్టింది.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

CHANGE OF NAME

I Syed Karamathulla, S/o. Syed Hidayathulla, R/o.H.No.5-8-194/1, Rahmath Nagar street, Nalgonda Town, Nalgonda Dist. I have changed my name and Father Name as SYED KARAMATHULLAH, S/o.SYED HIDAYATHULLAH (New name).

PLOTS FOR SALE

AP రాజధాని అమరావతిలో CRDA అప్రూవ్డ్ వెంచర్స్ కలవు. ORR 1/2KM కంచికచర్లకి 8KM గజం కేవలం 8499/-, పూలింగ్ ఏరియాకి ఆనుకొని గజం 25999/-, Cell:9100178179, 9849561472.

NLG-323529

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
గ్రా॥ చర్లపల్లి, మం॥ నల్లగొండ.
నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777196 | తొలుపునూరి : 9182777638

నీట్, నెట్ పరీక్షలపై విచారణ చేపట్టాలి : పీడీఎస్ఎఫ్

బొడ్రాయిబజార్, జూన్ 24 : దేశవ్యాప్తంగా నిర్వహించిన నీట్, నెట్ పరీక్షల్లో జరిగిన అక్రమాలపై సుప్రీం కోర్టు చేత విచారణ చేపట్టి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని పీడీఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఆవుల నాగరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో సోమవారం ఏర్పాటు చేసిన సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. నేషనల్ టెస్టింగ్ ఎజెన్సీ అసమర్థత కారణంగా 24లక్షల మంది నీట్, 11లక్షల మంది నెట్ విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందన్నారు. ఈ సమావేశంలో ఎస్.నవీన్, ఉదయ్, హరీశ్, వెంకటేశ్, బన్నీ, లోకేశ్ ఉన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న పీడీఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఆవుల నాగరాజు

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పుస్తకాల పంపిణీ

నేరేడుచర్ల, జూన్ 24 : మండలంలోని దాచారం ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు నేరేడుచర్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం నోట్‌బుక్స్, పెన్సిళ్లు అందించారు. కార్యక్రమంలో హెచ్ఎం యడవెల్లి సత్యనారాయణరెడ్డి, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు చల్లా ప్రభాకర్ రెడ్డి, సభ్యులు గుండ్రెడ్డి సైదిరెడ్డి, చిలకరాజు శ్రీను తదితరులున్నారు.

దాచారం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పుస్తకాలు, పెన్సిళ్లు అందిస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ కల్పించాలని వినతి